ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్ fb.com/vaartha

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

12-11-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 284 పేజీలు: 8+4 వెల: 6.50

అసెంబ్లీ ఎన్నికలకు జార్ఖండ్ సిద్ధం 5

ఎన్‌కౌంటర్‌లో 11 మంది కుకీ మిలిటెంట్లు హతం 3



రాష్ట్రపతి భవన్‌లో సోమవారం జస్టిస్ సంజీవ్ ఖన్నాతో భారత్ ప్రధాన న్యాయమూర్తిగా ప్రమాణం చేయిస్తున్న రాష్ట్రపతి ముర్ము.

## జస్టిస్ సంజీవ్ ఖన్నా సిజెఐగా ప్రమాణం

### 2025 మే13 దాకా పదవీకాలం

ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్, ప్రధాని మోడీ, రక్షణమంత్రి రాజ్‌నాథ్, మాజీ సిజెఐ చంద్రచూడ్ హాజరు

గతంలో అనేక కీలక తీర్పులు వెలువరించిన బెంచ్‌లలో పనిచేసిన జస్టిస్ ఖన్నా..

**న్యూఢిల్లీ, నవంబరు 11:** దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా సీనియర్ సుప్రీం జడ్జి సంజీవ్‌ఖన్నా సోమవారం ప్రమాణ స్వీకారంచేసారు. దేశ 51వ ప్రధాన న్యాయమూర్తిగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయనచేత ప్రమాణంచేయించారు. రాష్ట్రపతి భవన్‌లో అతికొద్దిమంది ప్రముఖులు హాజరయిన ఈ కార్యక్రమానికి ఉపరాష్ట్రపతి >>2

పదవులను తృణప్రాయంగా కాదన్న జస్టిస్ హెచ్‌ఆర్ ఖన్నా 2

## హిందూ, ముస్లింలు రెండు కళ్లు

### మోడీ పరివార్ కాదు, గాంధీ పరివార్‌తో ముస్లింలు ముందుకు నడవాలి

### మైనారిటీలు దేశ సమైక్యతలో భాగం కావాలి

మౌలానా అబుల్‌కలాం ఆజాద్ జాతీయ అవార్డులు, మక్దూమ్ అవార్డులు ప్రదానం చేసిన సిఎం రేవంత్



సోమవారం రవీంద్రభారతిలో మౌలానా అబుల్‌కలాం ఆజాద్ జాతీయ అవార్డులు, మక్దూమ్ అవార్డులు ప్రదానం చేసిన సిఎం రేవంత్

**హైదరాబాద్ (రవీంద్రభారతి), నవంబరు11 ప్రభాతవార్త:** భారతదేశంలో ఉన్నవి ఉన్నవి రెండే పరివార్‌లు అని, ఒకటి దేశప్రజల మధ్య వైషమ్యాలు రెచ్చగొట్టి మతపరంగా విభజించే సిద్ధాంతంలో ముందుకు వెళుతున్న మోదీ పరివార్, రెండవది లౌకిక సిద్ధాంతం, హిందూ ముస్లిం ఐక్యతతో దేశాన్ని అభివృద్ధిపథంలో సమైక్యతా భావంతో నడిపించేందుకు కృషిచేస్తోన్న గాంధీ పరివార్ కావాలో ముస్లింలు నిర్ణయించుకోవాలని తెలంగాణ ముఖ్యమంత్రి ఎను ముల రేవంత్‌రెడ్డి కోరారు. రాబోయేమహారాష్ట్ర, జార్ఖండ్ శాసన సభ ఎన్నికల్లో గాడ్సే వారసులైన ఎన్డీఏను చిత్తుగా ఓడించేందుకు ఇక్కడి ముస్లిం మైనారిటీలు సహకరించి దేశసమైక్యతలో భాగస్వాములు కావాలని కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు కృషిచేయాలని పిలుపునిచ్చారు. దేశంలో మోదీని ఓడించే సత్తా.. శక్తి కేవలం రాహుల్‌గాంధీకే ఉందని, దేశప్రధానిగా రాహుల్‌గాంధీని నిలబెట్టేవరకు విశ్రమించొద్దని విజ్ఞప్తి చేశారు. హిందూ ముస్లింలు తెలంగాణ ప్రభుత్వానికి రెండు కళ్లలాంటివారని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఉర్దూ అకాడమీ, తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఇన్స్‌ట్యూషన్స్ సొసైటీ, ప్రభుత్వ మైనారిటీ సంక్షేమశాఖ సంయుక్త ఆధ్వర్యంలో >>2

## 13 మంది ఐఎఎస్‌ల బదలీ

### పర్యాటకం, యువజన సర్వీసుల కార్యదర్శిగా స్మితా సబర్వాల్



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబరు11:** తెలంగాణలో భారీగా ఐఏఎస్‌ల బదిలీలు జరిగాయి. ఈసారి 13 మంది ఐఏఎస్ ఆఫీసర్లు బదిలీ అయ్యారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సోమవారం ఉత్తర్వులు జారీచేశారు. పర్యాటకం, సాంస్కృతిక, యువజన సర్వీసుల శాఖ కార్యదర్శిగా స్మితా సబర్వాల్ నియామకం అయ్యారు. రాష్ట్రఫైనాన్స్ కమిషన్ కార్యదర్శిగా,ఆర్కియాలజీ డైరెక్టర్‌గా ఆమెకు అదనపు బాధ్యతల అప్పగించారు.మైనింగ్‌శాఖ కార్యదర్శిగాఉన్న కె.సురేంద్రమోహన్ రవాణా శాఖ కమిషనర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు. **బదిలీ ఐఏఎస్ అధికారుల వివరాలు..** యువజన,పర్యాటకం కార్యదర్శిగా స్మిత సబర్వాల్, బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శిగా ఇ. శ్రీధర్, దేవాదాయ శాఖ కమిషనర్‌గా శ్రీధర్‌కే అదనపు బాధ్యతలు, మహిళ, శిశు సంక్షేమం,ఎస్సీ శాఖ కార్యదర్శిగా అనితా రామచంద్రన్, జీహెచ్ఎంసీ కమిషనర్‌గా ఇలంబరితికి పూర్తి బాధ్యతలు, సురేంద్ర మోహన్‌కు రవాణా శాఖ కమిషనర్‌గా ఆదనపు బాధ్యతలు, ఎక్సైజ్ శాఖ డైరెక్టర్‌గా సీహెచ్ హరికిరణ్, ట్రాన్స్‌కో సీఎండీగా కృష్ణ భాస్కర్, కృష్ణ భాస్కర్‌కు డిప్యూటీ సీఎం ప్రత్యేక కార్యదర్శిగా అదనపు బాధ్యతలు, ఆరోగ్యశ్రీ ట్రస్టు సీఈవోగా శివశంకర్, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి డైరెక్టర్‌గా సృజన, ఇంటర్ బోర్డు కార్యదర్శిగా ఎస్.కృష్ణ ఆదిత్య, ఆదిత్యకు ఈడబ్ల్యుఈడీసి వీసీఎండిగా అదనపు బాధ్యతలు, ఆయుష్ డైరెక్టర్‌గా చిట్టెం లక్ష్మీ, పంచాయతీరాజ్ డైరెక్టర్‌గా శ్రీజన్, సంజయ్‌కుమార్‌కు లేబర్ కమిషనర్‌గా అదనపు బాధ్యతలు, ఢిల్లీ రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్‌కు జిఏడీ కార్యదర్శిగా అదనపు బాధ్యతలు.

## బాసర ట్రిపుల్ ఐటిలో విద్యార్థిని ఆత్మహత్య

### విద్యార్థి సంఘాల ఆందోళన

**ఆదిలాబాద్ (బాసర), నవంబర్ 11, ప్రభాతవార్త:** బాసర ట్రిపుల్‌ఐటీలో పియుసి రెండవ సంవత్సరం చదువుతున్న నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌లోని పెర్కిట్ ప్రాంతానికి చెందిన స్వాతి ప్రియ అనే విద్యార్థిని సోమవారం ఉదయం ఆత్మహత్య చేసుకుంది. వ్యక్తిగత కారణాలతో విద్యార్థిని ఆత్మహత్య చేసుకుందని ట్రిపుల్ ఐటీ అధికారులు పేర్కొంటున్నారు. విద్యార్థికి సోమవారం ఉదయమే పరీక్షలు ఉన్నాయి. పరీక్షలు రోజే విద్యార్థిని ఆత్మహత్యకుపాల్పడటం పలు అనుమానాలకు తావిస్తోంది. ఆత్మహత్యకు కారణాలు పూర్తిగా తెలియాల్సి ఉంది. విద్యార్థిని దీపావళి సెలవలకు స్వాతిప్రియ స్వంతూరుకు వెళ్లిందని తోటి స్నేహితులు చెబుతున్నారు. ముగ్గురు విద్యార్థినిలతో హాస్టల్ గదిలో ఆమె ఉంటోంది. స్వాతి కోసం ఇంట్లో >>2

## 'అమృత్'లో భారీ అవినీతి

### అర్హత లేకపోయినా సిఎం రేవంత్ బావమరిది శోధా కంపెనీకి రూ.1,137 కోట్ల పనులు

### వాటిపై పారదర్శకంగా విచారణ జరిపించాలి

**అధికార దుర్వినియోగం చేస్తున్న సిఎం రేవంత్‌పై చర్యలు తీసుకోండి.**

### తెలంగాణకు కేటాయించిన రూ.8,888 కోట్ల పనులపై కూడా విచారణ జరిపించండి

**కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌కు కెటిఆర్ విజ్ఞాపన పత్రం**



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబరు11:** అమృత్ టెండర్లలో తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి భారీగా అవినీతికి పాల్పడుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్ అనే నిబంధనను ఉల్లంఘించి తన బావమరిది సుజన్ రెడ్డికి చెందిన శోధా కంపెనీకి రూ. 1,137 కోట్ల విలువ చేసే పనులను అప్పగించారని ధ్వజమెత్తారు. ఏమాత్రం అనుభవం, అర్హత లేని సంస్థకు కేవలం తన బావమరిది కంపెనీ అన్న ఒకే ఒక్క కారణంతో ఇంత పెద్ద ఎత్తున పనులను కట్టబెట్టారని చెప్పారు. ఈ మొత్తం వ్యవహారంలో సీఎం రేవంత్ రెడ్డి కీలకంగా వ్యవహరించి అధికార దుర్వినియోగానికి పాల్పడి తన బావమరిది కంపెనీకి రూ.1,137 కోట్ల పనులు అప్పజెప్పారన్నారు. అమృత్ 2.0 స్కీంలో భాగంగా తెలంగాణలో కేంద్ర ప్రభుత్వం వివిధ పనులకు గాను దాదాపు రూ. 8,888కోట్లు ఖర్చుచేస్తోంది. ఈస్కీం కేంద్ర గృహనిర్మాణ, పట్టణాభివృద్ధి శాఖ నేతృత్వంలో ఉండటంతో ఆ శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌ను ఢిల్లీలో కేటీఆర్ సోమవారం సాయంత్రం కలిశారు. అమృత్ టెండర్లలో సిఎం రేవంత్ రెడ్డి ఏ విధంగా అవినీతికి పాల్పడ్డారో...ఆధారాలతో సహా కేంద్రమంత్రికి వివరించారు. మొత్తం వ్యవహారంలో ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్ అనే నిబంధనను ఉల్లంఘించారని ఈ టెండర్లపై విచారణ జరిపించాలని కేంద్ర మంత్రికి కేటీఆర్ విజ్ఞప్తి చేశారు.అమృత్ టెండర్లలో భాగంగా రూ. 1,137 కోట్ల రూపాయల పనులు దక్కించుకున్న సిఎం బావమరిది కంపెనీ శోధా ఇన్ ఫ్రాక్చర్ లిమిటెడ్ 2021-2022 ఆర్థిక సంవత్సరానికి కేవలం రూ. 2 కోట్ల 20 లక్షల లాభాన్ని మాత్రమే చూపించిందన్నారు. అలాంటి కంపెనీకి రూ. 1,137 కోట్ల రూపాయల పనులు ఎలా అప్పజెబుతారని ప్రశ్నించారు. ఏ మాత్రం అనుభవం, అర్హతలేని కంపెనీకి ఇన్నికోట్ల పనులు అప్పగించారంటేనే తెర వెనుక భారీ అవినీతి బాగోతం జరిగిందన్నది అర్థమవుతోందని చెప్పారు. మొత్తం రూ.1137 కోట్ల పనుల్లో ఇండియన్ హ్యూమ్ పైప్స్ కో. లిమిటెడ్ అనే కంపెనీకి 20 శాతం పనులు, మిగతా 80 శాతం పనులను శోధా సంస్థ చేసేలా ఒప్పందం చేసుకున్నారని కేటీఆర్ అన్నారు. మొత్తం ప్రాజెక్ట్‌లో 80శాతం పనులను ముఖ్యమంత్రి బావమరిది కంపెనీ కావటంతోనే ఇండియన్ హ్యూమ్ పైప్స్ లిమిటెడ్ సంస్థశోధా సంస్థకు అప్పగించిందని చెప్పారు. అమృత్ టెండర్లకు సంబంధించి >>2

జనవరి 13 నుంచి ప్రయాగ్‌రాజ్‌లో మహాకుంభమేళా 3



సోమవారం హైదరాబాద్‌లో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లకు నియామక పత్రాలు అందించిన సిఎం రేవంత్. చిత్రంలో మంత్రి పొన్నం, మేయర్ విజయలక్ష్మి

## త్వరలో కొత్త 'ఇవి' పాలసీ

### అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లకు నియామక పత్రాలు అందించిన సిఎం రేవంత్

**ఎన్ని అడ్డంకులు సృష్టించినా గ్రూప్-1 పరీక్షలు నిర్వహించాం**

**పదినెలల్లో కెసిఆర్ ఇంట్లో నలుగురు ఉద్యోగాలు కోల్పోయారు: సిఎం**

**హైదరాబాద్, నవంబరు 11, ప్రభాతవార్త:** నిరుద్యోగులు ఏదో ఒక ఉద్యోగం సాధించి తమ తల్లిదండ్రుల కోరిక నెరవేర్చాలని ఆశిస్తారనీ, అలాంటి నిరుద్యోగుల ఆకాంక్షలను కాంగ్రెస్ ప్రభుత్వంలో నెరవేర్చి చూపిస్తున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నిరుద్యోగులు ఉద్యోగాల కోసం పోరుబాట పట్టినా వారి సమస్యలను పట్టించుకోలేదనీ, కేవలం కేసీఆర్ కుటుంబంలోని నలుగురి ఉద్యోగాల కోసం తపనపడ్డారని పేర్కొన్నారు. కెసిఆర్ చేసిన వ్యాఖ్యలకు సిఎం రేవంత్‌రెడ్డి కౌంటర్ ఇస్తూ 10 నెలల్లో ఏం కోల్పోయారో ప్రజలు తెలుసుకున్నారని ఒక పెద్దాయన అంటున్నారని, పెద్దాయన ఇంట్లో నలుగురు ఉద్యోగాలు కోల్పోయారు తప్ప తెలంగాణ ప్రజలు ఏం కోల్పోలేదని వ్యాఖ్యానించారు. సోమవారం ఖైరతాబాద్‌లోని రవాణా శాఖ కార్యాలయంలో అసిస్టెంట్ మోటర్ వెహికిల్ ఇన్స్‌పెక్టర్లుగా ఉద్యోగం పొందిన నేహా, వంశీకృష్ణ, సాహిత్యరెడ్డి, రణశ్రీ,సుందర్‌లాల్, శ్రీముఖి, ఆసిఫ్, వెంకటేశ్, సంపత్ గౌడ్, నగేశ్‌లకు నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ గత ఎన్నికల >>2

## పత్తి కొనుగోళ్లు పునఃప్రారంభం

**హైదరాబాద్, నవంబరు 11, ప్రభాతవార్త:** తమ సమస్యలను పరిష్కరించాలంటూ జిన్నింగ్ మిల్లులు చేసిన సమ్మెతో రాష్ట్రంలో పత్తి కొనుగోళ్ల మొదటనిలిచిపోయాయి. దీనిపై మార్కెటింగ్ శాఖ వెంటనే స్పందించి రాష్ట్ర జిన్నింగ్ మిల్లుల అసోసియేషన్‌తో సోమవారం జరిపిన చర్చలు సఫలం అయ్యాయి. దీంతో రాష్ట్రంపత్తి కొనుగోళ్ల యదావిధిగా సాగుతాయని మార్కెటింగ్‌శాఖ ప్రకటించింది. రైతుల సంక్షేమం, ప్రాధాన్యతల దృష్ట్యా మంత్రి తుమ్మల నాగేశ్వరావు ఆదేశాల మేరకు వ్యవసాయ మార్కెటింగ్ శాఖ డైరక్టర్ ఆధ్వర్యంలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) సిఎండి లలీత్ కుమార్, రాష్ట్ర కాటన్ జిన్నింగ్ మిల్లుల సంఘం నేతలతో చర్చలు జరిగాయి. ఈ చర్చల్లో సీసీఐ ద్వారా కనీస మద్దతు ధరలకు పత్తి కొనుగోలుపై జిన్నింగ్ మిల్లుల అభ్యంతరాలను చర్చించి పరిష్కారం చేసినట్లు మార్కెటింగ్ శాఖ వెల్లడించింది. రాష్ట్రంలో పత్తి మార్కెట్లు, సీసీఐ కొనుగోలు కేంద్రాల వద్ద కొనుగోళ్ల పునప్రారంభం అవుతాయని స్పష్టం చేసింది.

## తెలంగాణ కులగణన దేశానికి రోల్‌మోడల్

### పిసిసి చీఫ్ మహేష్‌కుమార్




**హైదరాబాద్, నవంబరు 11,ప్రభాతవార్త:** ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీ కులగణనపై ప్రతిపక్ష పార్టీల కుట్రలను ఎప్పటికప్పుడు తిప్పికొడుతూ కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని టిపిసిసి చీఫ్ బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్ పిలుపునిచ్చారు. కార్యకర్త నుంచి మొదలుకొని నాయకులు కులగణనసర్వేలకు పూర్తిగా సహకారం అందించాలని మహేష్ కుమార్‌గౌడ్ ఒక లేఖను రాసి పత్రికలకు విడుదలచేశారు. ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి సర్వే (కులగణన) ఎట్టకేలకు రాష్ట్రంలో ప్రారంభం అయ్యింది ఇది చారిత్రాత్మకమైన ఒక గొప్ప పరిణామం ఆవిష్కరించే కార్యక్రమం అని ఆయన అభివర్ణించుకున్నారు..కులగణన అనేది బడుగు బలహీన వర్గాలు ప్రజలకు సమాన అవకాశలు లభించేందుకు అత్యంత ప్రాధాన్యతతో కూడిన అంశంగా భవిష్యత్‌లో సంతరించబోతుందని ఆయన అభిప్రాయపడ్డారు. కులగణన విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కేబినెట్ నిర్ణయం తీసుకొని పెద్దఎత్తున కార్యక్రమాన్ని చేపట్టింది. 85 వేల మంది ఉద్యోగస్తులు గత బుధవారం నుంచి కులగణసర్వేకోసం ఇంటింటికి వెళ్ళిదత్తాంశం స్వీకరణచేస్తున్నారనిఆయన తెలిపారు. కులగణనతో తెలంగాణ దేశానికి ఆదర్శంగా, రోల్ మోడల్‌గా ఉండబోతుందని ఆయన తెలిపారు.

## సిఎం ఇలాకాలో ఫార్మా మంటలు

### కలెక్టర్ సహా అధికారులపై రైతుల దాడి

### దుద్యాలలో అదుపు తప్పిన పరిస్థితి

### పొలాల గట్ల నుంచి పారిపోయే యత్నం.. అచేతనులైన పోలీసులు



**కొడంగల్ /వికారాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబరు 11, ప్రభాతవార్త:** ఫార్మా మంటలు రోజు రోజుకు జ్వాలగా మారుతోంది. తమ ప్రాంతంలో ఫార్మా కంపెనీలు వద్దంటూ రైతుల ఆందోళనలు మిన్నంటాయి. సోమవారం ప్రజాభిప్రాయ సేకరణకు వచ్చిన అధికార యంత్రాంగంపై దాడులకు పాల్పడ్డారు.ఈ సంఘటన సీఎం రేవంత్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్‌అసెంబ్లీ నియోజకవర్గంలోని దుద్యాల మండల పరిస రాలలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, కొడంగల్ ఏరియా అథారిటీ ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి, సబ్‌కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, పోలీసు, రెవెన్యూ అధికారులు ఉదయం ప్రజాసేకరణ కోసం దుద్యాలకు వెళ్లారు. ఫార్మా కంపెనీల ఏర్పాటుకు ప్రభుత్వం 1300 ఎకరాల భూములను సేకరించేందుకు సిద్ధమైన విషయం తెలిసిందే. అయితే, తమ భూములను ఇచ్చేది లేదంటూ లగచర్ల,పోలేపల్లి, రోటిబండతండా ప్రజలు వ్యతిరేకించారు. కొంతకాలంగా ఆందోళన కార్యక్రమాలు జరుగుతూనే ఉన్నాయి. అయితే, ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించేందుకు అధికారులు అక్కడికి రావడంతో.. రైతులు తమ గ్రామానికి అధికారులు ఎవరూ రావద్దని డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. వారిని సముదాయించాలని కలెక్టర్ విశ్వ ప్రయత్నం చేశారు. తీవ్ర ఆగ్రహంతో ఉన్న రైతులు కర్రలతో దాడులకు తెగబడ్డారు. పరిస్థితి విషమించడంతో పోలీసులు చేతులెత్తేశారు. ఒకానొక దశలో కలెక్టర్‌పై ఓ మహిళ చేయి చేసుకున్నట్లు తెలిసి భద్రతా సిబ్బంది అడ్డుకునే యత్నం చేశారు. రైతులు ఇదేమీ పట్టించుకోకుండా అధికారులపై దాడులకు దిగారు. అధికారులు పారిపోయే ప్రయత్నం చేసినా పొలాల గట్లపై వారిని వెంబడించి కొట్టినట్లు స్థానికులు చెబుతున్నారు. రాళ్లదాడిలో పలు వాహనాలు ధ్వంసమైనాయి. సమాచారం తెలుసుకున్న జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి పెద్ద ఎత్తున బలగాలతో సంఘటనా స్థలానికి చేరుకున్నారు. కొంతసేపటికి పరిస్థితి అదుపులోకి వచ్చింది.

